52)శుద్ధవసంతం

ప॥ ఇద్దరి భావములును యీడుజోళ్ళాయ నిదె। అడ్డుకొని తులదూగినట్టి చందమాయెను॥

**********************************************************************************



**********************************************************************************

చ॥ తళుకున నీవిప్పుడు తరుణి జూచితేను। తొలకి చెక్కు చెమట దొరుగ జొచ్చె।
లలి మీరి ఆమెరుపులకు యీ తురుము మేఘ-। మలరి వాన గురిసినట్టి చందమాయెను॥

చ॥ చదురుమాటల నీవు జలజాక్షి బిలిచితే। పొదిగొని నిలువెల్ల బులకించెను।
కదిసి ఆమాటల గాలికి యీమైదీగె। అదనుగూడ ననిచినట్టి చందమాయెను॥

చ॥ ననుపై శ్రీవేంకటేశ నవ్వి నీవు గూడితేను। యెనసి కామిని చిత్తమెల్ల గరగె।
వొనరి ఆ వెన్నెలకీ మనసనే చంద్రకాంత। మనువుగా గరగినయట్టి చందమాయెను॥